లక్ష్మణుడిలా
తమ్ముడు
ప్రవర్తిస్తే
రాముడిలా
ఎందుకుండ లేదు
ఆ అన్నయ్య?

శ్రీరాజ్ కథ

# ఒక తమ్ముడు

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో హౌరానుండి వచ్చిన మెయిల్ ఆగింది.

ఆకాశం మబ్బు పట్టడం చేత అయిదు గంటలయినా యింకా చీకటిగానే వుంది. చిరుచిరుగాలి హోరున వీస్తుంది. చినుకు చినుకుగా వాన మొదలయ్యింది.

కంపార్టుమెంటులోని జనాల్ని తోసుకొని బయటపడినప్పుడు గాని కృష్ణమూర్తికి వర్షం పడుతున్నట్లు తెలియలేదు. అతని భార్య రత్నమాం ఒంటినిండా చీర చుట్టుకుంది వణికింది.

ఇరవై నిమిషాల్లో ప్లాటుఫారం మీది రద్దీ తగ్గింది.

కృష్ణమూర్తి తమ్ముడికోసం చుట్టూ వెదికిచూశాడు. తంక్ జాడ కనిపించలేదు. బరువుగా నిట్టూర్చి, సామాను తీసుకొని బయటకు నడిచాడు. అతని వెనకే రత్నమాం కూడా.

అతను ప్రయాణం ముందురోజున మెయిల్లో మద్రాసు వస్తున్నట్లు తమ్ముడికి టెలిగ్రాం యిచ్చాడు. అది అందిందో లేదో? అందకపోవడం చేత స్టేషనుకి రాలేదని సరిపెట్టుకోబోయాడు. అందుకు తన మనసు ఒప్పుకోలేదు. తమ్ముడిని ఆలోచించకుండా ప్రతిక్షణం పగవాడికన్నా హీనంగా చూశాడు. అవమానం పొందినవాడు తనరాకను ఎందుకు లెక్క చేయాలి?

నిజానికి మొఖం చెల్లకనే మూర్తి



యింతకాలం తన ప్రయాణం వాయిదా వేసుకున్నాడు. కానీ, యిప్పుడు తప్పనిసరి పరిస్థితిలో బయలుదేరాడు.

తిలక్ అడ్రసుకోసం జేబులో చెయ్యిపెట్టాడు. అడ్రసు కాగిత కనిపించకపోయే సరికి అతనికి గుం చప్పుడు ఆగినంత పనయింది. గబగ పెట్టెతీసి, బట్టల మడతల్లో పుస్తకా

పేజీల్లో వెదికాడు. గాని కనిపించలేదు. మ[ద్రా]సులాంటి మహానగరంలో అ[డ్ర]సు లేకుండా ఒక మనిషిని పట్టుకోవడం మాటలు కాదు. వచ్చిన బండిలోనే తిరుగు ప్రయాణం చేయకతప్పదని బాధగా మూలిగాడు.

విషయం తెలిసి రత్నమాల నీరసంగా కూలబడిపోయింది.

కృష్ణమూర్తి ఎంత ప్రయత్నించినా ఆగకుండా కన్నీళ్ళు కనుకొలమల్లో చోటు చేసుకున్నాయి. ముందరి దృశ్యాలను కనిపించకుండా చేశాయి.

'అన్నయ్యా' పదేళ్ళ క్రిందటి పిలుపు అది. ఒక్కసారి పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయింది మూర్తికి. క్షణంపాటు ఏమీ మాట్లాడలేకపోయాడు.

ఎదురుగా తిలక్ నిలబడ్డాడు తన ఆలస్యానికి బాధపడుతూ.

"ఎంత సేపయింది మీరొచ్చి... సారీ వదినా! బైంకి తెలివి రాలేదు."

"అబ్బే బండికూడా యిప్పుడే వచ్చింది బాబూ!... వసంతా, పిల్లలూ బావున్నారా?" మాల మరిదితో ఆప్యాయతగా మాట్లాడటం అదే మొదటిసారి.

"తిలక్ ఇల్లు దూరం అనుకుంటాను. ఆటో క్యూలో నిల్చుంటాను. మీరు నెమ్మదిగా రండి..." అంటూ ముందుకి నడవబోయిన మూర్తి చేతిలో సూట్ కేస్ తిలక్ తీసుకున్నాడు.

డిక్కీలో పెట్టి సామానూ ఉంచి అన్నయ్య వదినల కోసం కారు డోరుతెరిచాడు. ఇగ్నీషన్‌కీతో కారు స్టార్టు చేశాడు తిలక్. ముందు అద్దం మీది నీటి తుంపర్ని వైపర్స్ చకచకా తుడుస్తున్నాయి.

రాత్రంతా జనరల్ కంపార్టుమెంటులో ఒకే సీటులో కృష్ణమూర్తి, రత్నమాల యిరుకుగా కూర్చున్నారు. ఎటూ కదలటానికి వీల్లేకపోయింది. విజయవాడ జంక్షన్‌లో అతికష్టంమీద అతను ప్లాటు ఫారం మీదికెళ్ళి అరటిపళ్ళు తీసుకురాగలిగాడు. అవి తిని, బాటిల్‌లోని మంచినీళ్ళు తాగి కడుపు నింపు కున్నారు.

కారులో కూర్చొనేసరికి అలసటా, ఆకలీ మరచిపోయాడు మూర్తి. 'ఈ కారు?..." ఏదో అడగాలనుకున్నా అతను అర్థోక్తిలోనే ఆగిపోయాడు.

"మనదే అన్నయ్యా! ఈమధ్య ఓ ప్రొడ్యూసరు గిఫ్ట్‌గా యిచ్చాడు" తిలక్ చెప్పాడు.

ఒకరోజు యింటర్వ్యూ ఉందని చెప్పి తన సైకిలు అడిగితే తమ్ముడిమీద కసురుకున్నాడు మూర్తి. నాలుగు చీవాట్లు వేసి, లేదు పొమ్మన్నాడు. కేవలం ఆలస్యం కారణంగా తిలక్ ఆ ఉద్యోగం పోగొట్టు కున్నాడు. అయినా, తను బాధపడలేదు. కనీసం కనికరించలేదు కూడా.

ఈరోజు అభిమానంగా తన తమ్ముడు

కారులో తిరుగుతూ వెళ్తుంటే చాలా ఇబ్బందిగా ఫీలయ్యాడు. అప్పటి తన చర్యకే సిగ్గనిపించింది. తన దృష్టిలో పనికిమాలిన తమ్ముడు ప్రయోజకుడై ఎంతో ఎదిగిపోయాడు. మనిషిలో ఉండే మంచిచెడ్డలే జీవితాన్ని వెలుగువేపుకైనా చీకటిలోకైనా నడిపిస్తాయి.

"నా ఉత్తరాలకి జవాబు యివ్వకపోయినా కనీసం యిప్పటికైనా నాకు రావాలనిపించడం నాకు సంతోషంగా ఉందన్నయ్యా!" రైలు క్రాసింగ్ దగ్గర కారాపి అన్నాడు తిలక్.

కృష్ణమూర్తి భార్యవంక ప్రశ్నార్థకంగా చూశాడు.

ఆమె తప్పుచేసిన దానిలా తల వంచుకుంది. మరిది రాసిన ఉత్తరాలెన్నో చదవకుండా చించింది. ఒక అప్రయోజకుడు ఏం రాస్తే తన కెందుకు? అతనివలన ఏమీ కలిసిరాకపోగా ఏమైనా సాయం చేయమంటే వస్తుందేమోనన్న ఆలోచనే ఎప్పుడూ ఆమెకి కలిగేది. ఆ తర్వాత తిలక్‌నుంచి ఉత్తరాలు లేవు. పీడ వదిలిందని సరిపెట్టుకుంది.

ఒకసారి దీప సినిమా మేగజైన్ తీసుకువచ్చి అందులో బాబాయి ఫోటోలు, పరిచయ వ్యాసాలు చూపినప్పుడుగాని తిలక్ సినిమా రచయితని తెలిసింది కాదు. అప్పటికే అతను ఎన్నో మంచి సినిమాలకు కథలు, మాటలు రాశాడు. పరిశ్రమలో పలుకుబడితోపాటు ఎన్నో అవార్డులు కూడా పొందాడు.

ఏ వ్యాపకం లేకుండా పైసా సంపాదనలేని రచనలు చేస్తున్నాడని మరిది మీద తెగ విసుగు చూపించేది. చాలా తేలికగా మాట్లాడటమే కాకుండా, కోపం వచ్చినప్పుడు అతను రాసిన కాగితాల్ని మంటపెట్టేది కూడా. అవన్నీ జ్ఞాపకం ఉంటే తన మరిది ఎంతగా అసహ్యించుకుంటాడో రత్నమాల ఊహించలేకపోయింది.

## సంచి



స్కూలుకి బయలుదేరి కిట్టూకి ఇంట్లోంచి బయటకు రాగానే హోంవర్క్ పుస్తకం మర్చిపోయినట్టు గుర్తొచ్చింది. మళ్ళీ ఆ పుస్తకాల సంచి మోసుకొని ఇంట్లోకి వెళ్ళలేక అక్కడే వున్న ఓ ముసలమ్మ దగ్గరికెళ్ళి—

"మామ్మా నీకు పళ్ళున్నాయా?" అని అడిగాడు.

"లేవు బాబూ అన్నీ వూడిపోయాయి" చెప్పింది ముసలమ్మ.

"అయితే ఈ సంచీలో పుస్తకాలు, జంతికలు వున్నాయి. కాస్త జాగ్రత్తగా చూస్తువుండు. నేను ఇప్పుడే వస్తాను" అంటూ ముసలమ్మకి సంచి ఇచ్చి ఇంట్లోకి పరిగెత్తాడు కిట్టు.

కె.వెంకటరామ లక్ష్మయ్య (కంకిపాడు)

రైలుగేటు తీయగానే తిలక్ కారుగేరు మార్చాడు.

* * *

"రండక్కా? రండి... పిల్లల్ని తీసుకురాక పోయారా? దీప చదయిందా? బాబీ ఏం చదువుతున్నాడు?... ఏంటక్కా! బాగా చిక్కంగా కనిపిస్తున్నావ్... ఒంట్లో వుండటంలేదా?" వసంత పెదవులమీద చిరునవ్వుగాని, మాటల్లో ఆప్యాయతగాని చెక్కు చెదరలేదు.

అన్నిటికీ సమాధానంగా రత్నమాల ...్తగా నవ్వి ఊరుకుంది.

వసంతని తన తోడికోడలిగా ఎప్పుడూ ...మావించలేదు. అత్తగారు లేకపోయినా అధికారంతో ఎన్నో ఆరళ్ళు పెట్టింది. ...కరీ చేయించుకోవడమేగాని కడుపునిండా ...సారీ తిండి పెట్టలేదు. వసంత స్థానంలో ...ే ఉంటే జరిగిన అవమానాలకి ...తీకారంగా యిప్పుడు గుమ్మం ...్కనిచ్చేది కాదు. అలా ప్రవర్తించకుండా ...మ్యగా తోటికోడలు పలకరిస్తుంటే ఏదో ...ను పదార్థం మింగుడు పడలేనట్లుగా ...ంది.

పెద్ద మల్టీ స్టోరీడ్ బిల్డింగ్‌లో ఒక ఫ్లాటు ...ే తిలక్ ఉంటున్నాడు. మూడులక్షలు ...ెట్టి కొన్న విశాలమైన ఆ ఫ్లాట్ ఆధునిక ...సౌకర్యాలతో ఎంతో అందంగా ఉంది. ...ుక బాల్కానీలో నిల్చుంటే సముద్ర ...ంగాల్ని స్పష్టంగా చూడవచ్చు. ఇల్లంతా చూసిన కృష్ణమూర్తికి నోరు పెగల్లేదు. పట్టరాని సంతోషం వలన.

"అక్కా! గృహప్రవేశం బావగారి చేతులమీదుగా జరిపించాలనుకున్నాం. ఆయన స్వయంగా వచ్చి పిలవటానికి ఖాళీ లేక ఉత్తరం రాశారు... మీరు లేకపోవడం చాలా వెలితి అనిపించింది" వసంత నొచ్చుకుంటూ చెప్పింది.

"ఆ అర్హత నాకు లేదమ్మా!" మూర్తి స్వగతంగా అనుకున్నాడు.

స్వార్థంకోసం రాక్షసంగా ప్రవర్తించడం తప్ప రక్తసంబంధం గురించి ఏ సందర్భంలో తను ఆలోచించలేదు. తిలక్ బాధ్యత తన కప్పగించి కన్నతండ్రి కన్ను మూశాడు. అతను కొడుకులకు మిగిల్చిన ఆస్తి ఓ ఇల్లు మాత్రమే. తమ్ముడి చదువుకని, పాత అప్పులకోసమని ఆ ఇల్లు అమ్మేస్తున్నట్లు చెప్పి, భార్యపేర కొత్త దస్తావేజులు రాయించాడు. తర్వాత బయటకొంత అప్పుతెచ్చి, మరమ్మత్తులు చేయించి కొత్త ఇల్లులా తయారు చేయించాడు.

'తమ్ముడికోసం ఆలోచించడం కాదు... ఇద్దరి పిల్లలకి మంచి భవిష్యత్తు అందివ్వాలనే సంగతి మరచిపోకండి' మాల మాటలు తనమీద బాగా పనిచేశాయి.

చివరికి ఇంట్లోంచి గెంటిన రోజున కూడా తిలక్ ఏమీ మాట్లాడలేదు. హక్కులకోసం పెద్దల దగ్గరకెళ్ళి తగువు చెప్పమని అడగలేదు. కట్టుబట్టలతో కట్టుకున్న ఇల్లాలితో వీధినపడిపోయాడు.

తమ్ముడు ఎలా బతుకుతాడని గాని, తర్వాత ఏమైపోయాడనిగాని ఆలోచించలేదు.

పెద్దరికం నిలబెట్టుకోలేని తనని తిలక్ పెద్దమనసుతో యింకా గౌరవించడం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. అతనికి తగిన ఇల్లాలు వసంత అనుకున్నాడు.

* * *

ఎంతో తొందరగా పదిరోజులు గడిచిపోయాయి.

తిలక్ వసంతలు చూపిస్తున్న ఆదరణ, ఆప్యాయత ఒక్కోసారి తట్టుకోవడం కష్టం అనిపిస్తూంది కూడా మూర్తికీ, మాలకీ. రోజూ కారులో సినిమాలకి, షికార్లకి వసంత తిప్పుతూనే ఉంది. సినీ స్టార్సుని, స్టూడియోల్ని తిలక్ చూపిస్తున్నాడు.

ఎటువంటి జీవితసత్యాన్నయినా తనకి అనుభవం అయితేగాని మనిషి ఒప్పుకోడు. ఒప్పుకొనే సమయానికి ఏమీ మిగలదు. ఆకలీ, ఆవేశం తప్ప మోసంతో కట్టిన కట్టడం కలకాలం నిలుస్తుందనుకోవడం వట్టి భ్రమ మాత్రమే.

ప్రస్తుతం మూర్తికి ఇల్లు గడవడమే కష్టంగా ఉంటుంది. జబ్బుపడిన భార్య, ఎదిగిన కూతురు, కాలేజీ చదువుతున్న కొడుకు, చుట్టూ అప్పులవాళ్ళ బెడద, సంపాదన బొత్తిగా లేకపోవడం, ఆదుకొనే వాళ్ళు కరువైపోవడం... ఇలా ఎన్నో సమస్యలతో అతను సతమతమైపోతున్నాడు. తన స్వార్థం చచ్చేవరకు పెంచి పెద్ద చేస్తుందనుకున్నాడు. కానీ, నాణానికి బొమ్మతోపాటు బొరుసుకూడా ఉంటుం దనే విషయాన్ని మరచి పోతే ఎలా?

కొండంత సాయంకోరి, గోరంత ఆశతో తమ్ముడి దగ్గరికి వచ్చాడు. అవకాశం దొరికినా, అభిమానం అడ్డుపడి అడగాలనుకున్న విషయాన్ని గుండెదాటి రానివ్వడం లేదు, మూర్తి.

ఏ.వి.ఎంలో 'మరో లక్ష్మణుడు' షూటింగ్ జరుగుతుంది. అన్నయ్య వదినల్ని స్పాట్ దగ్గర విడిచి, ఓ ప్రొడ్యూసర్‌తో కథ



## అవును! నిజం!

1987వ సంవత్సరంలో అమెరికాలో 600 మంది పసిపిల్లలను 'కని చెత్తబుట్టలలోనూ, బాత్‌రూంలలోనూ పారవేశారట! అలా పిల్లల్ని కనిపారేసే తల్లిదండ్రుల్ని ఏంచేసినా పాపం అంటదు!

ఉత్తరప్రదేశ్‌లోని "ఉన్నావ్" కు చెందిన 30 సంవత్సరాల స్త్రీ ముగ్గురు భర్తలకు విడాకులిచ్చి మళ్ళీ మూడవ, రెండవ భర్తల్ని పెళ్ళిచేసుకొని ఇంకోసారి విడాకులిచ్చిందట ప్రస్తుతం ఆమె రెండోసారి మొదటి భర్తను పెళ్ళాడి కాపురం చేస్తోందిట! అయితే విశేషం ఏమిటంటే ఆమెకు పిల్లలు మాత్రం ఇద్దరేనట!

—జూపిటర్

చర్చించడంకోసం వెళ్ళాడు తిలక్.

షూటింగ్ చాలా హడావుడిగా జరుగుతుంది. సెట్లో సందడి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. హీరో హీరోయిన్లతో శోభనం సీను తీయడానికి కెమెరా రెడీ చేస్తున్నారు. డైరెక్టరు, అసోసియేటెడ్ తీయబోయే షాట్స్ గురించి చర్చించుకుంటున్నారు.

క్లుప్తంగా ఆ సన్నివేశం ఇది.

కొత్త దంపతులకు మొదటిరాత్రి ముచ్చట ఏర్పాటు చేశారు, ముత్తయిదువులు తన పడకగదిలో శోభనం పెట్టినందుకు కథానాయకుని అన్నగారు చిరబురలాడతాడు. ఇరుకైనా ఆ ఇంటిలో మరో గది లేదు. చివరికి పురోహితుడు కూడా నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తాడు.

'బాబూ! సాంప్రదాయాన్ని మన్నించండి. ఇలాంటి శుభకార్యం పెద్దవాళ్ళ పడకటింట్లోనే జరిపించడం మన ఆచారం... పుణ్యంకూడా.... కాదనకండి. మూడురాత్రులు గడిచేక ఆ గదిలో మీరే ఉంటారు.'

అతను కళ్ళెర్రచేసి, బలదానాలకోసం ఉంచిన కొబ్బరి బోండాముల పళ్ళాన్ని కిందికి తోస్తాడు.

'సాంప్రదాయం గాడిదగుడ్డా అని నాతో చెప్పకండి. అదేదో వాడి అత్తవారింట్లో చెయ్యండి, నా పడక గదిలో కాదు. లేదంటే అవకాశం వచ్చేవరకూ ఆగండి... పొండి...'

అమ్మలక్కలు ముక్కున వేలేసుకుంటారు.

తర్వాత ఒక బామ్మగారు వధూవరుల్ని తనింటికి తీసుకెళ్ళి కార్యం జరిపిస్తుంది.

ఎవరో చాచిపెట్టి చెంపమీద కొట్టినట్లయింది మూర్తికి. అలాగే కాకపోయినా, అలాంటి సన్నివేశం ఒకటి జరగడం, తను దురుసుగా ప్రవర్తించిన సందర్భం లేకపోలేదు.

అత్తవారింట్లోనే మరో మూహూర్తానికి తిలక్ శోభనం జరిగింది. ప్రత్యేకించి ఆ భార్యభర్తలకు పడకగది గాని పట్టె మంచంగాని ఏమీ లేవు. వాళ్ళు ఎక్కడ పడుకుంటున్నారు, ఎలా సంసారం చేస్తున్నారని ఒక్కరోజు అడగలేదు. పట్టించుకొని బాధపడలేదు కూడా.

ఆ సినిమాకి రచన తిలక్ చేశాడు. ఆ ఒక్క సన్నివేశం చాలు— జీవితానికి ఎంత దగ్గరగా ఆ కథ రాయబడిందో తెలుసుకోవటానికి, అసలు జీవితంలో నుంచి పుట్టుకొచ్చే కళకి ఎంతటి జీవకళ ఉంటుందో గుర్తించడానికి. అందులో తన పాత్రని స్పష్టంగా చూడగలుగుతున్నాడు. అది తనకి తప్ప ఎవరికీ తెలీదు.

తిలక్ చాలా తెలివైనవాడు. అతనికి జరిగిన అన్యాయానికి ఎదురు తిరిగి కక్ష సాధించడంగాని, ఏమీ చేతగాక యితరుల దగ్గర అక్కసు కక్కడం గాని చేయలేదు. తప్పచేసిన వాడ్ని దండించడం కాదు

మందలించడంలోనే గొప్పదనం ఉంది. అందుకే, తను చేసిన ద్రోహం తిలక్ మనసులో ఏమాత్రం ఉంచుకోలేదు. ఆ సన్నివేశాన్ని కల్పించడంలో తిలక్ ఉద్దేశం తనని అవమానపరచాలని కాదు — బహుశా, తనని వచ్చే జన్మలోనైనా సరిదిద్దుకోమని కాబోలు.

ఇప్పుడు మూర్తి పశ్చాత్తాప పడుతున్నాడు. నష్టపోయిన జీవితాన్ని, జీవిత కాలాన్ని తిలక్‌కి యివ్వగలిగితే, అందుకోసం అవసరం అయితే తన ప్రాణం యివ్వటానికి సిద్ధమే. కానీ, చేజారిన క్షణాలు మనిషి చేతికి మళ్ళీ వస్తే ప్రపంచంలో యిన్ని కథలు, చరిత్రలు చోటుచేసుకొని ఉండవు. ప్రపంచ చరిత్రలో యిన్ని మలుపుల కథలు పుట్టి ఉండవు.

ఎంత పట్టు బట్టినా మరోవారం ఉండటానికి యిష్టపడలేదు. మూర్తీ, మాలా. ఇల్లూ పిల్లలూ గుర్తొస్తున్నారని వెంటనే వెళ్ళి పోవాలన్నారు. చివరికి సరే అనక తప్పలేదు తిలక్, వసంతలకు. కొందరికి ప్రేమించడమేగాని ద్వేషించడం తెలీదు.

రేపు ప్రయాణం అనగా ఆ సాయంత్రం వసంత షాపింగ్‌కి బయలుదేరుతూ తనతో రత్నమాలని తీసుకవెళ్ళింది.

కళ్ళు జిగేలుమనిపించే పట్టుచీర ఖరీదుపెట్టి తన కోసం కొంటుంటే మాలకి నోటంట మాట రాలేదు. ఎంత వారించినా వసంత వినిపించుకోలేదు.

* * *

ఓ పాత సంఘటన పునశ్చరణకి వచ్చింది.

పెళ్ళి సమయంలో అత్తవారి తరఫున వసంతకి పట్టుచీర కొనలేదు. వసంత పుట్టింటివాళ్ళు అభ్యంతరంగాని ఆక్షేపణగాని తెలపలేదు.



ఒకానొక సందర్భంలో 'ఒకసారి కట్టుకోవడానికి పట్టుచీర యిమ్మ'ని రత్నమాలని అడిగింది వసంత. ఆరోజు తిలక్‌కి సారస్వత సంఘంవారు సన్మానం ఏర్పాటు చేశారు. అతని 'సగం' గనక ఆ అనుభూతి, ఆ ఆనందంలో పాలుపంచుకోవలసిందిగా నిర్వాహకులు ఆమెనూ ఆహ్వానించారు. సభామర్యాదకోసం, భర్త గౌరవం కోసం మంచిబట్టలు కట్టుకు వెళ్ళాలనే ఆలోచన రాగా, తోడికోడల్ని ఎరువు అడిగింది. కానీ, ఆమె బీదరికాన్ని ఎద్దేవా చేస్తుందని ఊహించలేకపోయింది పాపం!

"ఏం, సన్మానాలకి పట్టుచీరలకి సంబంధం ఉందా? నువ్వెళ్ళకపోతే, ఆ పిల్లాడికి సన్మానం ఆగిపోతుందా? చూడూ! కూసేగాడిద మేసే గాడిదని చెరిపిందట. ఆ అబ్బాయికి పనీ పాటూ లేదు. కానీ సంపాదన లేకుండా కథలు కాకరకాయలంటూ ఊరుమీదపడి బలాదూరుగా తిరుగుతున్నాడు. నువ్వా మొగుడితో తిరగాలనుకుంటే ర: ఇంట్లో పన్లు నీ అబ్బా అమ్మా చేస్తారా? నీ ముష్టి బతుక్కి యింక సభలూ సన్మానాలొక్కటే తక్కువొచ్చాయ్ తల్లీ... మసిపాతలు కట్టుకొనే వాళ్ళు పట్టుచీరలు ఆశించడం ఆరోగ్యం కాదు... పోయి నీ పన్లు చూసుకో.." మాల కసిరింది.

వసంత వాదించలేదు. కళ్ళలో నీళ్ళు పెట్టుకుని వెళ్ళిపోయింది. అడిగిన చీర యివ్వకపోవడమే కాకుండా, సన్మానానికి వెళ్ళకుండా అడ్డుపెట్టింది కూడా. అదీ అప్పటి తన స్వభావం.

వసంత చాలా మంచిది. ఆమెకి జరిగిన అవమానాలకి ఎదురు తిరిగి ఏనాడు జవాబు చెప్పలేదు. భర్తతోగాని, పుట్టింటివాళ్ళతోగాని ఏకరు పెట్టలేదు. ఏ సందర్భంలోకూడా బాధ పెట్టిన వ్యక్తిని సాధించడంలో కాదు ఆదరించడంలోనే గొప్పదనం ఉంది. అందుకే, పెట్టిన హింసలు వసంత మనసులో పెట్టుకోకుండా తనకి మాత్రమే తెలిసేలా ఆ పట్టుచీరకొని ఉంటుందని గ్రహించింది రత్నమాల.

ఇప్పుడు మాల సిగ్గుతో కుంచించుకుపోతుంది. నష్టపోయిన బతుకును, బతుకులో తియ్యదనాన్ని వసంతకి యివ్వగలిగితే, అందుకోసం అవసరం అయితే తను ఎలాంటి త్యాగానికైనా సిద్ధమే. కానీ, గడిచిన అనుభూతులు మనిషి తిరిగి పొందగలిగితే ప్రకృతిలో యిన్ని రాగద్వేషాలు చోటు చేసుకొని ఉండవు. ఇన్ని అసమానతలు ఏర్పడవు.

వసంత వినిపించుకోకుండా మాలతోబాటు పిల్లలకి, మూర్తికూడా బట్టలు తీసుకొంది. తిలక్ మర్నాడు మెయిల్‌కి ఫస్టుక్లాసు టిక్కెట్లు రిజర్వు చేయించాడు.

ఆ రాత్రి చాలాసేపు మూర్తీ మాలా నిద్రపోలేదు. వాళ్ళముందు ఒక పెద్ద సమస్య ఉంది. అది పరిష్కరించాలంటే డబ్బు అవసరం. మరో మార్గంలేక తిలక్

సాయం కోరటానికి మ(దాసు వచ్చారు. నోరువిప్పి అడిగితే నిజానికి తమ్ముడు కాదనకపోవచ్చు, కానీ వాళ్ళు చూపిస్తున్న మంచితనం వలన మూగపోయారు. గతంలోని దుర్మార్గాన్ని మరచిపోయి, వ వర్తమానపు చిరునవ్వుని నింపుకొని, భవిషత్కాలపు (పేమను ఒలకపోయడం చాతగావడం లేదు. ఎప్పటికైనా రాక్షసత్వం దైవత్వం ముందు తలవంచవల్సిందే! ఆ నిజం తిలక్ వసంతలు రుజువు చేశారు.

దీప పెళ్ళీదుకు వచ్చి, తల్లిదం(డుల గుండెలమీాద కుంపటి అయ్యింది. ఆ కుంపటి బద్దలయి, నిప్పులు వెదజల్లి కన్నవాళ్ళని కాల్చి, (పాణాలు తీయటానికి సిద్దంగా ఉంది కూడా. ఎందుకంటె — (పేమించిన నేరానికి తొందరలో తల్లి కాబోతుంది గనక. (పేమించినవాడే దీపను కట్టుకోవాలంటే పాతికవేల కట్నం కావాలని అబ్బాయి తల్లిదం(డులు ఖరాఖండిగా అడిగారు. కన్నబిడ్డ (పాణం కాపాడాలన్నా, ఇంటి పరువు మర్యాదలు నిలపాలన్నా, వాళ్ళు బతికి బయటపడాలన్నా పాతికవేలు కావాలి. ఉన్న ఇల్లూ వాకిలీ ఎప్పుడో అమ్ముడుపోయాయి.

"తిలక్! నా స్వార్థం వలన నీకు చాలా అన్యాయం జరిగింది. కాదనను కానీ, ఇప్పుడు నా బిడ్డకి అన్యాయం జరగబోతుంది, నువ్వు ముందుకొచ్చి సాయపకడపోతే మేమంతా కట్టకట్టుకొని చావాలి. బతకటానికి వీల్లేదు. చిన్నవాడివైన నీకు చేతులెత్తి (పార్థేయ పడుతున్నాను... పాతికవేలు సాయం... తిలక్! లేదనకు. ఈ అన్నను క్షమించి ఆదుకో..." నోటి చివరివరకు ఎన్నోసార్లు వచ్చిన ఈ మాటలు మూర్తి పెదవులు దాటనివ్వలేదు.

"వసంతా! నిన్ను పెట్టిన హింసలకి ఫలితంగా అనుభవిస్తున్నాం. చేసిన పాపాలకి పరిహారం చెల్లిస్తున్నాం. దీప తప్పుచేసింది. సరిదిద్దకపోతే దాని బతుకే కాలిపోతుంది. నువ్వు తిలక్‌తో చెప్పి వాళ్ళని ఓ ఒద్దుకు చేర్పించు. లేకపోతే అఘాతంలో మునగిపోవాలి. అంతం కాక తప్పదు.



## గొడ్డలి

క్లాసులో పాఠం చెబుతున్నారు మాస్టారు.

"జార్జి వాషింగ్టన్ చిన్నప్పుడు ఓ గొడ్డలితో చెట్టును నరికేశాడట. అప్పుడు వాళ్ళ నాన్న 'ఎవ(రా ఈ చెట్టు నరికింది' అని కోపంగా అడిగితే 'నేనే' అని ధయిర్యంగా చెప్పాడట వాషింగ్టన్. అయినా వాళ్ళ నాన్న ఏమీ అనలేదట. ఎందుకో చెప్పరా శీను" అడిగాడు మాస్టారు.

"వాషింగ్టన్ చేతిలో గొడ్డలి ఇంకా అలాగే వుండి వుంటుంది... అందుకే" చెప్పికూర్చున్నాడు శీను.

కె.వెంకటరామ అక్కయ్య (కంకిపాడు)

చిన్నదానివైనా నీ కాళ్ళు పట్టుకొని అర్థిస్తున్నాము... పాతికవేల రూపాయలు... వసంతా; కాదనకు. ఈ అక్కను మన్నించి, సాయపడు...'' ఈ ఆలోచన మాల మనసులోకి ఎన్నోసార్లు వచ్చి, అక్కడే ఆగిపోయింది.

గోడమీద గడియారం పన్నెండు కొట్టింది.

కృష్ణమూర్తి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు.

''మాలా; నువ్వడిగితేనే బావుంటుంది. తిలక్ తప్పకుండా మన పరిస్థితి అర్థం చేసుకుంటాడు.''

''అమ్మో! నేనా?.. నిజానికి ఇన్ని అనర్థాలకి కారణం నేను. వాళ్ళు మరిచిపోయినా, అప్పటి నా ప్రవర్తనకి సిగ్గుపడి చస్తున్నాను.''

రత్నమాల తన అసక్తతను వ్యక్తం చేసింది.

అప్పుడు కట్నం ఆశించి, ఉద్యోగంలేని తిలక్‌కి బలవంతంగా పెళ్ళి జరిపించింది తనే. తీసుకున్న కట్నం పెళ్ళి ఖర్చులకే చాల్లేదని అబద్ధం చెప్పి, ఆ సొమ్ముతో నగలు చేయించుకుంది. ఎలాంటి సంపాదన లేకుండా ఇద్దరూ ఊరికే తింటున్నారని ప్రతిక్షణం అల్లరి తెచ్చిందీ తనే. అన్నీ తెలిసినా, తిలక్ ఎప్పుడూ తిరగబడలేదు. తిరుగు సమాధానం చెప్పలేదు. అలాంటి మరిదిని ఏ మొఖం పెట్టుకొని సాయం చేయమని అడగగలదు?

''ఏమండీ! మనం వచ్చిన పనేమిటో వసంతకి చెప్పండి. మీమీద గౌరవం ఉంది. తిలక్‌తో మాట్లాడుతుంది.''

''ఏం మాట్లాడ మంటావ్ మాలా? వాళ్ళమీద నిప్పులు కురిపించానేమోగాని ఎప్పుడూ పిసరంత ప్రేమ చూపించానా? ఏం మొఖం పెట్టుకు అడగను.''

మూర్తి తల అడ్డంగా తిప్పి, నిట్టూర్చాడు.

కట్నంలో కొంతసొమ్ము బాకీపడిన కారణంగా వసంతను చాలాసార్లు వాళ్ళ పుట్టింటికి పంపించాడు తను. బాకీ తీరేదాకా ఒంటికాలిమీద నిలబెట్టేడు. కన్నవాళ్ళ కష్టాలు వసంత బావగారితో మొరపెట్టుకున్నా వినిపించుకోలేదు. బాకీపడ్డ కట్నం సొమ్ము ఇవ్వని కారణంగా తమ్ముణ్ణీ మరదల్నీ తన ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు. అంత దుర్మార్గంగా పోయిన తను వసంతతో మళ్ళీ ఎలా మాట్లాడగలడు?

చివరికి చల్లకొచ్చి ముంతదాచినట్లే అయింది. అడిగితే తిలక్ కాదనకపోవచ్చు. వసంత సంతోషించవచ్చు. కానీ, మనసులో కొత్తగా పుట్టిన అభిమానం, మంచితనం మాట్లాడనివ్వడం లేదు.

* * *

మూర్తికి మాలకి కొత్తబట్టలు యిచ్చి, వాళ్ళ కాళ్ళకి దండం పెట్టారు తిలక్, వసంత. మూర్తి కన్నీళ్ళు ఆపుకోలేక

పోయాడు. తమ్ముడ్ని గట్టిగా హత్తుకున్నాడు. మాల తన మొఖాన్ని తోడికోడలు చేతుల్లో పెట్టుకుని వలవల ఏడ్చింది.

హౌరా వెళ్లే మెయిల్ కదలటానికి సిద్ధంగా ఉంది.

"తొందలగా మాలూ లావాలీ... మలేమో అక్కని అన్నయ్యని మాతో తీసుకులావాలీ... పెదనాన్నగాలూ టాటా!... పెద్దమ్మా చీలియో..." ముద్దు ముద్దుగా మాట్లాడుతున్న తిలక్ మూడేళ్ళ కొడుకుని చేతుల్లోకి తీసుకుంది మాల. ఈ పదిరోజుల్లో చంటాడు ఎంతో మచ్చికయిపోయాడు. మూర్తి తన మెడలో ఉన్న పల్చటి బంగారపు గొలుసుతీసి, బాబు మెడలో వేసి, ముద్దు పెట్టుకున్నాడు. తన దగ్గర ఇంకా ఆ ఒక్క గొలుసు మిగిలి ఉందనేవిషయం అప్పుడుగాని మూర్తికి గుర్తురాలేదు.

రైలు కదిలింది నెమ్మదిగా ప్లాటుఫారం మీద ఉన్న తిలక్, వసంత, బాబు కనిపిస్తున్నంతవరకు చూస్తూ చెయ్యి ఊపుతూనే ఉన్నారు మూర్తీ మాలా.

ఆటో ఇంటిముందు ఆగేసరికి, దీప పరుగెత్తుకువచ్చి గేటు తీసింది.

"ఏవిటమ్మా! రెండు రోజుల్లో తిరిగొస్తామని చెప్పి పదిరోజులు పిన్నిదగ్గర ఉండిపోయావు?" బాబీ ప్రశ్నకి మాల ఏ సమాధానం చెప్పలేదు.

"డాడీ! బాబాయి మీకేదో ఉత్తరం రాశారు. చూడండి" అని ఓ కవరు దీప తీసుకొచ్చి, మూర్తికిచ్చింది.

మూర్తి గబగబా కవరు తెరిచాడు. అందులో ముప్పయివేలకి తనపేరుమీద ఒక డ్రాఫ్ట్, తిలక్ రాసిన ఉత్తరం కనిపించాయి.

## కన్నీటికథ



పిల్లలు పుట్టగానే ఏడుస్తారు! కానీ అది నిజమైన ఏడుపుకాదు! అసలయినా మీరు గమనించారో లేదోకానీ... పసిపిల్లలు ఏడుస్తున్నపుడు కన్నీళ్ళురావు. కొన్నివారాలతర్వాత మాత్రమే అసలైన కన్నీళ్ళు వస్తాయి. పుట్టిన వెంటనే ఏడ్చిన ఏడుపుకు ఒకవేళ కన్నీళ్ళు వచ్చినా అవి కళ్ళలో వచ్చిన దురదవల్లే తప్ప... సహజమైన కన్నీరుకాదు!

పిల్లల 'నెర్వస్ సిస్టం' పూర్తిగా ఊపునందుకొన్న తర్వాతే వారు కన్నీళ్ళతో ఏడుస్తారు. చివరగా ఇంకో విషయం! ప్రాణకోటిలో మనసు స్పందించినపుడు కన్నీళ్ళు కార్చేది ఒక్కమనిషే! ఒకవేళ ఎవరైనా సహజంగా వచ్చే ఏడుపును బలవంతంగా ఆపుకుంటే వారి జీవితకాలం తగ్గుతుందట! జాగ్రత్తమరి ఇకమంచి ఏడుపును ఆపకండి సాధ్యమైనంత ఎక్కువసేపు ఏడ్చి, మనసు కుదుటపర్చుకొని ఎక్కువ కాలం జీవించండి.

—జూపిటర్

'అన్నయ్యా!

నన్ను క్షమించండి. మీ అవసరాలు ఏమిటో అడిగి తెలుసుకోలేని మూర్ఖుడ్ని. ఆ రాత్రి మీరూ, వదిన మాట్లాడుకున్నప్పుడు విని, దీప పెళ్ళి విషయంలో మీ ఆందోళన ఏమిటో అర్థం చేసుకున్నాను. మీ వలన మాకేదో తీరని అన్యాయం జరిగిపోయిందని నేనుగాని, వసంతగాని ఎప్పుడు ఆలోచించలేదు. అసలు అలాంటి ఊహే మాకు రాలేదు. మేం నష్టపోయింది కష్టపడింది — కేవలం మీ ఆప్యాయత పొందకపోవడం, మీతో కలిసి ఉండకపోవడం మాత్రమే.

డబ్బు సంపాదనకన్నా మీ అభిమానం ఆప్యాయతను కోరుకుంటున్నాం. దీప పెళ్ళి విషయంలో ఆలస్యం చేయకండి. ఈ డబ్బు చాలకపోతే, బావిచేత ఒక ఉత్తరం వ్రాయించండి.


మీ ఆశీస్సులు సదా కోరుకొనే —

మీ తమ్ముడు'

కృష్ణమూర్తి కళ్ళు చెమర్చాయి. చెమర్చిన కళ్ళకి మేరు పర్వతంలా తమ్ముడి రూపం కనిపిస్తుంటే, మనసంతా బరువుకాగా తృప్తిగా నిట్టూర్చాడు.

శ్రీరాముడి లాంటి అన్నగారికి తగిన తమ్ముడు లక్ష్మణుడు. కానీ, లక్ష్మణుడిలాంటి తిలక్‌కి తమ అన్నగా ఉండే అర్హతలేదు... మళ్ళీ జన్మంటూ ఉంటే తమ తమ్ముడిగా పుట్టి తిలక్‌ని రాముడిలా సేవిస్తాను' కృష్ణమూర్తి తనలో గొణుకున్నాడు.

*



డిజైన్: ఆర్.సత్యవతి (విల్లివాకం)